కథ

# కాంప్లెక్స్

## —వి. రేవతి

"ఏవమ్మా! నీకేవన్నా పని నేర్చుకుని ఉద్యోగం చేయాలనుందా లేదా చెప్పు?" అంటూ చలపతి విసురుగా అరిచేప్పటికి నేను బిక్కచచ్చిపోయాను. బస్సులో వున్న ప్రయాణీకులు అనేక మంది నన్నే గమనించడం నాకు తెలుస్తోంది. హ్యాండీక్యాప్డ్ కాకపోయినా వారికి రిజర్వ్ చేసిన సీటులో విలాసంగా కూర్చుని, ఆడవాళ్ళొచ్చినా లేచి సీటు ఇవ్వని ఇద్దరు ప్రబుద్ధులు పెద్ద చప్పుడు చేస్తూ వెకిలిగా నవ్వుతున్నారు.సమాధానం చెప్పకపోతే మరింత విజృంభిస్తాడని "మీరే కదా గమనిస్తుండమన్నారు" అన్నాను. అతను నన్ను ఏకవచనంలో సంబోధిస్తున్నా మర్యాదగానే మాట్లాడేంత పనికిమాలిన సంస్కారం రక్తంలో జీర్ణించుకుపోయి వుంది.

"దర్జాగా సీట్లో కూర్చుని గమనిస్తున్నావా? నా వెంట వుంటే కదా పని తెలిసేది. టికెట్స్ ఇష్యూ చెయ్యి! డౌటుంటే చెప్తా!" అంటూ చలపతి టికెట్స్ ట్రే, క్యాష్ బ్యాగ్ అందించాడు. అతను మాట్లాడుతున్న ధోరణి ఎంత విసుగ్గా, అహంకారంగా, కోపంగా, తిరస్కారంగా వుందంటే నాకు అమాంతం రన్నింగ్ బస్‌లోంచి తనను నెట్టేయాలనిపించింది. కానీ నాకాపాటి ధైర్యసాహసాలు ఎక్కడివి? మామూలుగానే లేడీ కండక్టర్లని చిత్రంగా చూస్తారు. ఇక ఇప్పుడు ట్రైనింగ్‌లో వున్న నన్ను తోటి కండక్టర్ దురుసుగా మాట్లాడ్తోంటే గొప్ప ఆసక్తితో కుతూహలంగా చూస్తున్నారు. కళ్ళకే గాక చర్మానిక్కూడా చూపు వుంటుందా? నేనెవర్నీ సూటిగా చూడకపోయినా ఆ చూపుల వేడి నన్ను తాకుతోంది.

మొదట్లో లేడీ కండక్టర్లను మెట్రోలైనర్లలో వేశారు. ఈ విషయంలో కూడా దురదృష్టం నన్ను వెంటాడింది. నా బ్యాచ్ వరకూ వచ్చేసరికి మెట్రోలో ఖాళీలు లేక ఆర్డనరీ బస్సులో పడాల్సి వచ్చింది. ఆర్డనరీ బస్సుల్లో ఆఫీసు వేళల్లో అయితే బస్తాలో బియ్యం పోసినట్టే క్రిక్కిరిసి వుంటారు. ఆ జనం మధ్యలోంచి అతిలాఘవంగా చాకచక్యంగా దూసుకుపోతూ వాళ్ళిచ్చే చిల్లర పైసలో, చెల్లని నోట్లో తరచి చూసుకుంటూ టిక్కెట్టివ్వాలి. ఇది ఆఫీసు వేళ కాకపోవడాన రద్దీ పెద్దగా లేదు. ఎంత దూరమైనా నడవగలను గానీ నిలబడటం మాత్రం ప్రాణాంతకంగా వుంటుంది. అందుకే కూర్చున్నాను. ట్రైనింగ్ మొదలై మూడురోజులయింది. నిన్నటి వరకూ వున్న కండక్టర్ శ్రీశైలం మంచివాడు. "పబ్లిక్‌ను చూసి ఫికర్ జెయ్యకుండ్రి. మొదాల్ మొదాల్ మాగ్గిట్ల గుబులైంది. కొన్ని దినాలైతే మస్తు ఉషారైతవ్. మాకు లెక్క ఎస్సెస్సి గాదు బీయస్సి సదివినవ్" అంటూ నాలో వున్న, లేని సుగుణాలు చెప్పి ఉత్సాహపరుస్తూ రద్దీ లేనప్పుడు పని తీరు చెప్పాడు. ఎన్ని స్టాపులకు ఎంత టికెట్ తీసుకోవాలో, ఎక్కేవాళ్ళనీ, దిగే వాళ్ళనీ ఎలా పరికిస్తుండాలో, పాసులు ఎలా చెక్ చేయాలో, టికెట్ తీసుకోకుండా తప్పించుకోజూసే రకపు మనుషులను ఎలా పసిగట్టాలో, ఎస్సార్ ఎలా నింపాలో...మొత్తం అరటి పండు వలిచి నోట్లో పెట్టినట్టు చక్కగా చెప్పాడు. ఈరోజు శ్రీశైలానికి వీక్లీ ఆఫ్ కావడాన ఈ బస్సులో చలపతికి డ్యూటీ వేశారు. ఉదయం ఏ మూడ్‌లో వున్నాడో "నేనెలా టికెట్స్ ఇస్తున్నానో గమనిస్తుండు" అన్నాడు. అతనలా అనబట్టే సీటు ఖాళీగా వుండటాన కూర్చున్నాను. పోనీ నేను చేసింది తప్పే అయినా సౌమ్యంగా చెప్పవచ్చు కదా! చిన్నపిల్లలను విదిలించినట్టు విదిలిస్తాడే?!

నాంపల్లిలో బస్సాగింది. ముగ్గురు లేడీస్ ఎక్కారు. మగాళ్ళు ఎంతమంది ఎక్కారో ఏమో? నా గుండె చప్పుడు నాకే పెద్దగా వినిపిస్తోంది. అసెంబ్లీ వచ్చే లోపే లేదా కనీసం లకిడీకాపూల్ వచ్చేలోగా వీళ్ళందరికీ టికెట్స్ ఇష్యూ చేయాలి. మొదటిసారి క్యాష్ బ్యాగ్ భుజాన తగిలించుకుని, టికెట్స్ ట్రే చేతిలోకి తీసుకుంటే ఏంటో చెప్పలేనంత చిన్నతనం అనిపించింది. ప్రయాణీకుల మధ్య నేరం చేసి, దోషిలా నిలబడినట్టుగా వుంది. ఇతరులు నన్ను చులకనగా చూస్తున్నారో లేదో తెలీదు నాకు నాకే నా ఉద్యోగం హీనంగా, నీచంగా కనిపిస్తోంది. ఆకాశం ప్రతిధ్వనించేట్టు పెద్ద పెట్టున ఏడ్వాలని వుంది. నదిలో పడ్డాక ఈదక తప్పదుగా! సిగ్గుతో చితికి పోతూ "టికెట్స్ ప్లీజ్" అన్నాను అప్పుడే ఎక్కిన ఒకామెతో. ఆమెకు వినిపించినట్టు లేదు. "పొద్దున తినొచ్చావా లేదా? నీలో నువ్వు గొణుక్కుంటే అయినట్టే. పెద్దగా అడగాలి" చలపతి నన్ను కసిరి, "ఏవమ్మోయ్! ముందు టికెట్ తీసుకుని తరువాత కలలుగను" అన్నాడు ఆమెనుద్దేశించి.

ఆవిడ వంద రూపాయిల నోటిచ్చి "ఖైరతాబాద్ ఒకటి" అంది.

"రెండున్నర చిల్లరుంటే ఇవ్వండి" అన్నాను.

"లేత్తల్లీ! వుంటే అడిగిచ్చుకోవాలా?" అంది నిష్టూరంగా. టికెట్‌తో పాటు మిగతా డబ్బులు లెక్కపెట్టి ఇచ్చాను.

"అందుకే అన్నారు చదువుకున్నోళ్ళ కంటే చాకలోళ్ళు మేలని" అంటూ వ్యంగ్యంగా నవ్వాడు చలపతి. బహుశా అతనైతే నాకంటే వేగంగా చిల్లరిచ్చేవాడేమో. నిజమే కావచ్చు. 'ప్రాక్టీస్ మేక్స్ ఎ మేన్ పర్‌ఫెక్ట్' అంటారు కదా! 'కొత్తగా పని నేర్చుకుంటున్నదని కనికరం లేదా ఇతనికి'...అనుకుంటూనే రెండో ఆమెను 'టికెట్ ప్లీజ్' అన్నాను. ఆమె మొదటావిడకు సరిగ్గా వ్యతిరేకంగా చిల్లరంతా నాగుపెట్లో పోసింది. 'గవర్నమెంట్ పైసల నాణాలు నిషేధించింది గానీ వుంటే అవన్నీ కూడా తెచ్చేదేమో మహాతల్లి' అనుకుని సాధ్యమైనంత వేగంగా లెక్కబెట్టే ప్రయత్నంలో వుండగా చలపతి నవ్వుతూ "నువ్వు అవి లెక్కబెట్టే లోపు సనత్‌నగర్ వస్తుంది గానీ, వేరే వాళ్ళకు తీసుకో" అని చిల్లరందుకున్నాడు.

ఇతనెందుకు నామీద కక్ష కట్టినట్టుగా ప్రవర్తిస్తున్నాడు? ఎందుకింత పరుషంగా మాట్లాడి పది మందిలో అవమానిస్తున్నాడు? కండక్టర్ ఉద్యోగమే పరువు నష్టంగా భావిస్తున్న నాకు అతని మాటలు, చూపులు మరింత దిగజారిన భావన కలిగిస్తున్నాయి. ఇంతలో అసెంబ్లీ వచ్చింది. "ఇదేంటి బస్సులు ఇలా రాకెట్లలా వేగంగా దూసుకెళుతున్నాయి! నేను ప్యాసెంజర్‌గా వున్నప్పుడు ఎడ్లబళ్ళలా నెమ్మదిగా వెళ్ళేవే!" అనుకున్నాను. అదృష్టవశాత్తూ అసెంబ్లీ స్టాపులో ఎవరూ ఎక్కలేదు. ఇద్దరు దిగారు. మూడో ఆవిడ్ని టికెట్ అడిగితే 'పాస్' అంది. 'రక్షించావు తల్లీ' అనుకుంటూ మగాళ్ళవైపు వెళ్ళాను. ఎక్కువ మంది 'పాస్' అన్నారు. ముగ్గురు టికెట్స్ తీసుకున్నారు. ఒక మహానుభావుడు టికెట్ తీసుకోకుండా గమ్మున వుండిపోయినందుకు అతన్ని తిట్టి "వాళ్ళలాగే చేస్తారు. అయినా మనం చెక్ చేసుకుంటూ వుండాలి. లేదంటే చక్కగా ఇంటికి పోయి పడుకోమంటారు. సర్కారుద్యోగాలు నిద్రపోయేందుకే గానీ మన కొలువు మాత్రం అందులో మినహాయింపు" అంటూ మరో బాణం వదలనే వదిలాడు చలపతి. వీడికి తోడు ఒక ప్రయాణీ



కుడు లబోదిబోమని అరుస్తోంటే ఏమిటా అని చూశాను. "నువ్వేం కండక్టరవమ్మా? తెలీనోడ్ని బస్సెక్కి ఈయస్టీ టికెట్టివ్వమంటే ఈ బస్సుగాడికి పోదని చెప్పక మంచిగ పైసలు తీసుకుని టిక్కెట్ చేతిలో పెడ్తవా? ఈ ఆడోళ్ళకి ఏం చేతగాదు గానీ అన్నిట్లో మేమున్నమని ముందుకొస్తరు" అంటూ ఇష్టారాజ్యంగా ఆడిపోసుకుంటున్నాడు.

'హయ్యో రామా! అసలీ ఉద్యోగం నేను చేయగలనా? ఈ పల్లెటూరి బైతు వి.య.స్.టి.ని ఈయస్టి అని పలకడంతో నాకు ఇ.యస్.ఐ.లా వినిపించింది. ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా ఫలితం తనే అనుభవించాలి కాబోలు' అనుకున్నాను. ఇందుక్కూడా చలపతి వెక్కిరింతగా నవ్వనే నవ్వాడు. 'కండక్టర్‌కీ కలెక్టర్‌కూ వున్నంత తేడా వుంది వి.య.స్.టి.కి ఇ.య.స్.ఐ.కి మధ్య' అన్నారెవరో. ఆ మాట కొరడాతో కొట్టినట్టు, శూలంతో పొడిచినట్టు, ఎర్రగా కాలిన ఇనుప చువ్వతో వాతపెట్టినట్టు తీవ్రంగా గాయపరిచింది. తర్వాత మిగిలిన డ్యూటీ అవర్స్ ఎలా గడిచాయో నాకే తెలీదు.

** *** **

ఇంటికొస్తూనే ముఖం కాళ్ళూ చేతులు కడుక్కుని యూనిఫాం కసిగా విసిరి కొట్టి మామూలు చీర కట్టుకున్నాను.

"శారదా! అన్నం పెట్టాను రా" అంది అమ్మ.

"నేనన్నం తినకపోతే ఎవరేడ్చారు, నాకొద్దు" అన్నాను.

"ఏమయ్యింది? అలా వున్నావేం?" అడిగింది.

"ఏమీ కాలా. దురదృష్టం నా నెత్తిమీద నాట్యం చేస్తోంది" అన్నాను విసుగ్గా. పూర్తిగా విషయం చెప్పే ఓపిక నాకు లేదు. నా అసంతృప్తిని అర్థం చేసుకునే నేర్పు అమ్మకి లేదు. నా సమాధానంతో అమ్మకు చిర్రెత్తుకొచ్చినట్టుంది.

"ఇష్టం లేపోతే ఉద్యోగం మానేయ్. అంతేగానీ ఈ ఏడువులూ, ఉపవాసాలూ ఎందుకు?" అంటూ విసురుగా అవతలకెళ్ళిపోయింది.

రాత్రంతా మూలుగుతూ నిద్రలేని నాన్న ఇప్పుడు గాఢంగా నిద్రపోతున్నాడు. తమ్ముడు స్కూలు నుంచి రాలేదు.

అంతదాకా తమాయించుకున్న ఏడుపు ఉప్పెనలా తన్నుకొచ్చింది. గుండెలవిసిపోయేలా ఏడుస్తోంటే కోపంలో బయట అరుగు మీద కూర్చున్న అమ్మ కంగారుగా లోనికొచ్చింది.

'ఏమయ్యింది శారదా? చెప్పు తల్లీ! పొద్దుట్నుంచీ చాకిరీ చేసిందాన్ని చేసినట్టే వున్నా. నాకు మాత్రం ఓపికెక్కణ్ణించి వస్తుంది? నీకు కష్టమొస్తే తల్లిని నాగ్గాకపోతే ఇంకెవరికి చెప్తావు? నేను నిష్ఠూరంగా అనడం లేదమ్మా! నీకు ఇష్టం లేకపోతే నిజంగానే ఈ ఉద్యోగం మానెయ్యి" అంటూ నా కన్నీళ్ళు తుడిచి అక్కున చేర్చుకుంది.

దుఃఖం కన్నీళ్ళ రూపంలో కొట్టుకుపోయేసరికి కాస్త సేద తీరేను.

అమ్మ ఏం జరిగిందని ఎంత తరచి అడిగినా నేను చెప్పలేదు. ఈరోజు బస్సులో జరిగింది గానీ, ఇకపై నిత్యం నేను ఎదుర్కొనేది గానీ పోలీస్ దెబ్బల్లాంటివి. చూపడానికి గాయాలుండవు, చెప్పడానికి సాక్ష్యాలుండవు. అవి అనుభవించినవాళ్ళకే తెలుస్తుంది.

అమ్మ అన్నంత తేలికా తనీ ఉద్యోగం మానేయడం? అలా మానేయగలననే ధీమా వుంటే ప్రొద్దుటి వెకిలి చూపులు, వ్యగోక్తులూ భరించేదా? తనీ ఉద్యోగం చేయకపోతే ఆర్థాకలి అనే పెనం మీద మాడాలి. చేస్తే ఇలాగే అవమానాల అగ్నిలో కాలాలి. ఒక్కటే తేడా. మొదటిదైతే కుటుంబమంతా బాధపడాలి. రెండోదయితే కనీసం కుటుంబ సభ్యులైనా కాస్త సుఖపడతారు.

నా ఇంటి పరిస్థితులు కళ్ళముందు కదలాడేయి.

*** *** ***

నాన్న ఒక ప్రైవేటు సంస్థలో క్లర్కుగా పనిచేసేవాడు. అమ్మ మామూలు గృహిణి. నేనూ, తమ్ముడూ పిల్లలం. నాన్నకొచ్చే సంపాదన ప్రతి పైసా జాగ్రత్తగా వాడి అమ్మ కాపురాన్ని గుట్టుగా నడిపేది.

అమ్మ తమ్ముణ్ణి ఎక్కువ దరికితీస్తే నాన్న నన్ను చేరదీసేవాడు. నేను తెలివైన దాన్నని అనేవాడో లేక నామీదున్న ప్రేమతో భ్రమపడి అనేవాడో తెలీదు గానీ ఆయన తరచు "నా కూతుర్ని కలెక్టర్ని చేస్తా! శారద కాబోయే కలెక్టర్' ' అని పదేపదే అనేవాడు.

నేను చాలాకాలం కలెక్టర్ని అవుతానని కలలుకనేదాన్ని. ఆకాశంలో విహరిస్తున్న విహంగం ఒకరోజు ఓ రెక్క తెగి కింద పడిపోయింది. నాన్న ఒకనాడు రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగింది. ఒక చెయ్యి తెగిపోయింది. డ్యూటీలో వున్నప్పుడు జరిగిన ప్రమాదం కాదు కనుక మాకేం



## మమతా కులకర్ణి మతలబు

చైనా గేట్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషిని బహిరంగంగా అందరి ముందూ తిట్టిన మమతా కులకర్ణిని ఆ సినిమా నుంచి తప్పించేశారట. అయితే ప్రముఖ వజ్రాల వ్యాపారీ, ఆ సినిమా ఫైనాన్షియరూ అయిన భరత్ భాయ్ షాని రహస్యంగా కలిసి, బతిమాలి ముగ్గులోకి దింపి మళ్లీ ఆ సినిమాలో పాత్ర సంపాదించిందట మమత.

సంబంధం లేదంది సంస్థ యాజమాన్యం. ఎంతో పొదుపు చేసి దాచిన కొద్దిపాటి సొమ్ము నాన్న చికిత్సకి తరిగిపోయింది.

ప్రభుత్వోద్యోగం కాదు గనుక పెన్షనూ, గ్రాట్యుటీ అంటూ రాలేదు. పీఎఫ్ మాత్రం ఏభైవేలు వచ్చింది. ఇక కుటుంబానికి ఆ సొమ్మే ఆధారం అయ్యింది. దాన్ని ఫిక్సెడ్ చేసి వచ్చే వడ్డీతో సంసారం చేసి నడిపించసాగేరు. తండ్రికి పోయింది ఒక్క చేయ్యే అయినా 'ఉద్యోగానికి పనికి రాకుండా పోయాను', కుటుంబం ఎలా గడుస్తుంది? అనే దిగులు కృంగదీయడంతో ఆయన రోగిష్టి మనిషయ్యాడు.

జరుగుబాటు కష్టమయిన ఆ తరుణంలో ఆ సంవత్సరం ఇంటరు పరీక్షలు రాయగానే ఒక చిన్న స్కూల్లో అకౌంటెంట్‌గా చేరింది. అడ్మిషన్లకోసం ఎండాకాలంలో స్కూలు తెరిచే వుంది. వెళ్ళి అడగ్గానే సరేనని ఆరువందల జీతం ఇస్తామన్నారు.

ఆ చిన్నపాటి ఉద్యోగం చేస్తూ ఎక్స్‌టర్నల్‌గా డిగ్రీకి ప్రిపేరవుతూ కనిపించిన ప్రతి ఉద్యోగానికీ అప్లయ్ చేయసాగేను. స్కూలు ప్రిన్సిపాల్‌ని అభిమానం చంపుకుని రెండుసార్లు జీతం పెంచమని అడిగేను. మొదటిసారి అడిగినప్పుడు కొంతకాలం అయ్యాక పెంచుతానన్నాడు. రెండోసారి అడిగినప్పుడు అతనన్న కఠోరమయిన వాక్కులు ఇప్పటికీ తన చెవుల్లో మారుమోగినట్టే వుంటుంది.

"డబ్బులేవన్నా చెట్లక్కాస్తాయనుకుంటున్నావా? నీకసలు పనేం వుందని? నెలలో మొదటివారం మాత్రమే నీకు పని ఒత్తిడి వుండేది. ఇవాళా రేపూ కనీసం డిగ్రీ లేకుండా ఏ ఉద్యోగమూ ఇవ్వడం లేదు. క్వాలిఫికేషన్ లేకపోయినా పని ఇచ్చామన్న కృతజ్ఞత కూడా లేకుండా జీతం పెంచమని గోలపెడ్తావేంటమ్మా? నాలుగొందలకే పనిచేసేవాళ్ళు అనేకమంది వున్నారు తెలుసా? తీరిక వున్నప్పుడు డిగ్రీ పుస్తకాలు చదువుతున్నావని తెలిసినా నేను ఒక్కమాటన్నానా?" అంటూ నోటికొచ్చినట్టు మాట్లాడేడు.

తను గుడ్లప్పగించి చూస్తూ వుండిపోయింది. తనలో తనే మథనపడింది. నెలలో మొదటి వారం మాత్రమే తనకి చేతినిండా పని వుంటుందా? అంటే పిల్లల జీతాలు కట్టించుకోవడానికి మించి తనకేం పని వుండదా? నాన్ టీచింగ్ స్టాఫ్ అంటూ వున్నది తను మాత్రమే. ఫోన్లు రిసీవ్ చేసుకోవడం దగ్గర్నుంచీ పిల్లలకి సైక్లోస్టయిల్ నోట్సులు తీయడం వరకూ, టీచర్ల అటెండెన్స్ ప్రకారం జీతాలు లెక్క చూడడం, టీచింగ్ ఎయిడ్స్ తెప్పించడం, పిల్లలు బ్యాడ్జీలు, బెల్టులు పోగొట్టుకున్నారేమో ఎప్పటికప్పుడు కంప్లెయింట్స్ తీసుకుంటూ, అవి ఇచ్చి డబ్బు తీసుకుంటూ...ఎన్ని రకాల పనులు చేస్తుంది తను!? ఆఖరికి పీరియడ్ ముగిసిన గుర్తుగా ఆయాకి చెప్పి బెల్లుకొట్టించే పని కూడా తనదే. అందులో టైం తేడా వచ్చినట్టు మేనేజిమెంట్ దృష్టికి వస్తే తనని పిల్చి చీవాట్లు పెట్టే పని ప్రిన్సిపాల్ చేపడ్తారు.

తను పేరుకే క్లర్కు గానీ స్కూల్లో జరిగే ప్రతి విషయం తనకి కూలంకషంగా తెలిసుండాలి. ఎవరు ఫోన్ చేసినా లౌక్యంగా మాట్లాడాలి. కొన్నిసార్లు ప్రిన్సిపాల్ వున్నా లేరని చెప్పాలి. కొన్ని వివరాలు తెలిసినా బయటివారితో తెలీదనే చెప్పాలి. కొందరు పేరెంట్స్ ఎంత దురుసుగా మాట్లాడినా సౌమ్యంగా సమాధానం చెప్పాలి. ఎందులో ఏ చిన్న అవకతవకలు జరిగినా అక్షింతలు తప్పవు గనుక ప్రతి క్షణం జాగ్రత్తగా మసలుకోవాలి. ఇన్ని పనులు ఇంత బాధ్యతగా చేసినా తనకో ప్రశంస వుండదు. కనీసం గుర్తించినట్టు కూడా కన్పించదు. డిగ్రీ లేదని వేలెత్తి చూపిస్తున్నారు గానీ ఆ సర్టిఫికెట్ వాళ్ళని ఉద్ధరిస్తుందా? డిగ్రీ లేనంతలో తను ఏ ఒక్క విషయంలో అయినా తెలివితక్కువగా ప్రవర్తిస్తోందా? వాళ్ళకి పని సవ్యంగా జరగడమే కదా ముఖ్యం?

ఇతనిస్తున్న ఆరువందల జీతానికి అంతకు పదింతలు పని చేస్తున్నా ఆ భావన ఆయనకి లేకపోగా తనకు కృతజ్ఞత లేదంటున్నాడు. ఆ పని నాలుగొందలకే చేసేవాళ్ళు వున్నారంటున్నాడు. నిజమే వున్నారు మరి! అవసరం మనిషిని అన్నిటికీ సర్దుకునేట్టు చేస్తుంది. గత్యంతరం లేకపోతే గంజీ పానకం అవుతుంది. అయితే అది అన్యాయమని అతని అంతరంగానికి తెలీదా? ఈ పెట్టుబడిదారులకి అంతరంగం అంటూ వుండదా? పిల్లల దగ్గర ఫీజులు మాత్రం విచ్చలవిడిగా గుంజుతారు. తమకి జీతాలు ఇవ్వడానికి ఇంత ఏడుపా?!

ఈ మోసమంతా చాలక తను డిగ్రీ చదువుతున్నందుకు కంటుగా వుందా? ఏపనికీ ఆటంకం లేకుండా ఎప్పుడో ఏ పావుగంటో తను చదువుకుంటే అతను మహా ఉదారంగా ఊరుకున్నట్టు పోజు పెడ్తున్నాడు.

అతగాడి భావజాలం జీర్ణ కాక వికారంగా అన్పించింది. రోషంతో ఉద్యోగం మానేసే వీలు లేదు. ఇక జీతం పెంచండని కచ్చితంగా అర్థమయ్యేసరికి తగని కోపం ముంచుకొచ్చింది.

ఒక్క టెక్స్ట్ బుక్ కూడా కొనకుండా స్నేహితుల దగ్గర పుస్తకాలు, సీనియర్ల దగ్గర నోట్సులు తీసుకుని ఎలా అయితేనేం డిగ్రీ ఫైనలియర్ పరీక్ష రాశాక కాస్త నిశ్చింతగా అన్పించింది. ఇక ఎక్కడైనా తేలిగ్గా ఉద్యోగం వస్తుందనే ధైర్యం కలిగింది.

ఇంతలో నా స్నేహితురాలు సీత సందేహిస్తూనే "శారదా! ఒక ఫ్యాన్సీ షాపులో సేల్స్‌గాళ్‌గా వేకెన్సీ వుంది, చేస్తావా?" అని అడిగింది. వెంటనే సీత మీద తనకి పిచ్చికోపం వచ్చింది.

"ఎంత పరిస్థితులు బాగోకపోయినా మరీ సేల్స్ గాళ్‌గా చేయమంటావా?" అన్నాను సాధ్యమైనంత సౌమ్యంగా.

"తప్పేముంది శారదా? ఫ్యాన్సీ షాపంటే సామాన్యంగా ఆడవాళ్ళే వస్తారు కదా! నువ్వు పెరిగిన వాతావరణాన్ని బట్టి నీకు బెరుగ్గానే వుంటుంది. నేను ఊహించగలను. కానీ...కూటి కోసమే కోటి విద్యలన్నారు కదా! మొదట వేయి రూపాయిలి



స్తారట! తర్వాత పెంచుతారు" అంది సీత.

మరి నాలుగొందలు ఎక్కువొస్తాయనేసరికి ఇందాకటి కోపం మాయమైంది. ఇంట్లో డబ్బెంత అవసరమో నాకు తెలీదా? కానీ సేల్స్‌గాళ్ళని చులకనగా చూస్తారనే భయం వుంది.

"నీ ఇష్టం శారదా! ఆలోచించుకో. ఆ స్కూల్లో ఎన్నాళ్ళు చేసినా జీతం పెంచనవ్వడు మరొకటి చూసుకోవడం మంచిది. వర్కింగ్ అవర్స్ ఎక్కువేగాని, టెన్షన్ లేని పని. సరదాగా మాట్లాడుతూ పౌడర్లూ, క్లిప్పులూ చూపడమే గదా! ఎటూ డిగ్రీ చేశావు గనుక మంచి ఉద్యోగం దొరికేవరకూ ఇందులో చేరిపో" అంది సీత.

నేను వెంటనే అందులో చేరాను. వాళ్ళూ వీళ్ళూ వచ్చి గాజులూ, బొట్టు బిళ్ళలూ అడగడం, నేను చూపడం నాకేం ఆనందంగా లేదు. ఇటువంటి పనులన్నీ గౌరవప్రదమైనవి కావనే భావన నా మనసులో బలంగా వుండటాన కావచ్చు ఇన్‌ఫీరియర్‌గా ఫీలయ్యేదాన్ని.

ఆ బాధని మించిన సమస్య ఇంకొకటి ఎదురయ్యింది. ఉదయం పది గంటలకి తెరిచిన దుకాణం రాత్రి తొమ్మిది గంటలకి మూస్తారు. ఆడపిల్లని గనుక నన్ను రాత్రి ఎనిమిదింటికి వెళ్ళనిచ్చేవారు. అయినా రావడానికి, వెళ్ళడానికి గంట. చొప్పున రెండు గంటల ప్రయాణం. మొత్తం పన్నెండు గంటలు. లంచ్ బ్రేక్ అంటూ విడిగా లేదు. మధ్యాహ్నం ఏదో సమయంలో కాస్త ఖాళీ చూసుకుని తినేయడమే. అక్కడ టాయ్‌లెట్ లేదు. బాత్రూంకి వెళ్ళాల్సివస్తుందనే భయంతో పగలంతా నీళ్ళుగానీ, కాఫీగానీ ఏమీ తాగేదాన్ని కాను. అంతసేపు నీరు తాగకుండా వుండటాన నోరు పిడచకట్టడం మాట అటుంచి పదిహేను రోజులకల్లా పొత్తికడుపులో పోట్లు రావడం మొదలైంది. తప్పనిసరై డాక్టర్ దగ్గరికెళ్తే "అన్ని గంటలు యూరిన్ పాస్ చేయకపోతే ఇంకా అనేక కాంప్లికేషన్స్ వస్తాయని చెప్పి ఆమాత్రం తెలీదా! అన్నట్టు మందలించింది.

ఈవిషయం ఒకరితో చెప్పకోవడానికి అసహ్యంగా వుంటుంది. అందుకోసం ఇంటికి వెళ్ళడానికి ఇల్లు దగ్గరకాదు. ఇలాంటి సమస్య ఎదురౌతుందని ఊహించలేను గదా! వీలయినంత త్వరలో మరో పని చూసుకొని అది మానేయాలనుకుంటుండగానే కండక్టర్ పోస్టుల రిక్రూట్‌మెంట్ వచ్చింది.

పరిస్థితుల ప్రభావం వల్ల కండక్టర్ పోస్టుకి అప్లయ్ చేశాను గానీ దరఖాస్తు నింపుతుంటే ఏడుపు ముంచుకొచ్చింది. "మరేదీ రాకపోతే కదా ఇందులో చేరేది! ఇప్పుడే ఎందుకు బాధపడడం?" అని నన్ను నేను సమాధానపర్చుకున్నాను.

కానీ నేను ఆశించినట్టు ఇతర ఉద్యోగాలేవీ నన్ను వరించలేదు. కండక్టర్‌గా మాత్రం సెలక్టయ్యాను.

అలా గతాన్ని గుర్తు చేసుకుని నిట్టూర్చాను. కలెక్టర్‌ని అవుదామని కండక్టర్‌నయ్యాను. ఎంత గొప్పగా వుంది? ఎవరికైనా చెబితే నవ్వుకుంటారు కావొచ్చు. లోకులు నన్ను చూసి నవ్వుతున్నట్టు, హేళన చేస్తున్నట్టు, నేను న్యూనతా భావంతో కృంగిపోతున్నట్టుగా వుంది. అసలు మనుషులే కనిపించని ఏ అడవిలోకో పారిపోవాలని వుంది. ఇలోచనల వేడికి తల చిట్లిపోతోంది. భరించలేక మాత్ర వేసుకుని పడుకున్నాను.

*** *** ***

మరుసటి రోజు కూడా మార్నింగ్ షిఫ్టే. శ్రీశైలాన్ని చూసి హమ్మయ్య! అనుకున్నాను. ఫస్ట్ ట్రిప్‌లో మాగ్జిమం పదిమంది ప్రయాణీకులు ఎక్కేరు. వాళ్ళకి టికెట్లు ఇష్యూ చేసి, నన్ను ఎస్సార్ రాయమన్నాడు శ్రీశైలం. నేను చకచకా దాన్ని పూర్తిచేసిచ్చాను. కొద్దిసేపు మాట్లాడిన తర్వాత "షార్దా! నీకీ కొలువు పసంద్ కాదా?" అన్నాడతను.

'మీకు మాత్రం ఇష్టమా?" అన్నాను ఎదురు ప్రశ్న వేస్తూ.

"పసందె. గట్ల ఇష్టంలేక నేనే పనీజెయ్య" అన్నాడు.

"చేసేవన్నీ ఇష్టమవుతాయా? కొన్ని పనులు తప్పనిసరై చేస్తాం".

"గా తీరు మంచిది కాదు బిడ్డా. తప్పదన్న పని ఇష్టంతోని జెయ్యాల".

నేనేం మాట్లాడలేదు.

"మీరు గిట్ల పెద్దింటోళ్ళు గావచ్చు. గిసుమంటి పన్లు జైడం నామోషీ అన్పిస్తుండొచ్చు. గది కరక్టు గాదు. నలుడసంటోడు వంట జేయ్‌లే?! తినని కఏ కొల్వు జేసిన తప్పలేదు బిడ్డా! నువ్ మంచిగ సదువుకున్నవ్. నీగ్గిట్ల తెల్వాదని కాదు గని, నాకు తోచింది జెప్పిన" అన్నాడు శ్రీశైలం.

"ఏ పని చేసినా తప్పలేదని నేనూ నమ్ముతాను. మన దేశంలో సమానత్వం ప్రాక్టికల్‌గా లేదు. కండక్టర్లని ఎవరు గౌరవిస్తారు? డిగ్నిటీ ఆఫ్ లేబర్ వున్న రోజున రోడ్లు ఊడవడానిక్కూడా వెనకాడను" అన్నాను.

శ్రీశైలం గలగలా నవ్వి "ఎవరి ఇజ్జత్ వాళ్ళకుంటది బిడ్డా. ఒకళ్ళిచ్చుండేది? నువ్వు ఇతర్లని తప్పబట్టవ్ గని కండక్టర్ పోస్టంటే నీకె నాదాన్ వున్నట్లుంది. గది మాత్రం బిల్‌కుల్ మంచిది గాదు. నీమీన నీకె గౌరవం లేకుంటే నిన్నెవరు గౌరవిస్తరు? అసల్, మనం...అంటె డ్రైవర్లూ, కండక్టర్లూ లేకుంటే పబ్లిక్ ఎంత పరేషానయితరు? ఎందర్కి కార్లూ, మోటర్లు వున్నయ్యో నువ్వే సోచాయించు జెర. ఒక్కరోజు గిట్ల ఆర్టీసీవోళ్ళు ఇస్ట్రైకు జేస్తె వూరా రుకాయించిపోతది. గంత జరూరైన కొల్వు వాల్యూ తక్వదెట్ల ఐతది? ఏం కొల్వు జేస్తున్నమని గాదు షార్దా! ఎట్ల జేస్తున్నమన్నదె కావాలె" అన్నాడు శ్రీశైలం.

శ్రీశైలం ఆత్మవిశ్వాసం చూస్తే నాకు నిజంగా సంతోషమేసింది. నిజమేనన్నట్టు చిరునవ్వు నవ్వి ఆత్మవిమర్శ చేసుకుంటూ వుండిపోయాను.

## మాల్దీవుల్లో కాలు జారిన జుహీ చావ్లా



భారత దేశానికి పొరుగున వున్న చిన్న దేశం మాల్దీవుల్లో తీసే వాళ్ళ దివేహీ భాషా చిత్రంలో ఒక పాటలో నటించడానికి ఒప్పకుని, అక్కడి మాలె ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి బయటకు వచ్చాక స్పీడ్ బోట్ ఎక్కబోతూ కాలు జారి పడిందట జుహీచావ్లా. స్నేహితురాలు పూనమ్ ఢిల్లాన్ కోరిక మీద అక్కడ నటించడానికి వొప్పకున్నాననీ, తీరా మొహమాటానికి పోతే ఏదో అయినట్లు అయిందనీ గొణుగుతోందిప్పడు జుహీ.

## అందాల పోటీ

రాఘవేంద్రరావు రాబోయే సినిమా 'ఇద్దరు మిత్రులు'లో చిరంజీవి సరసన రమ్యకృష్ణ, సాక్షి శివానంద్ నటిస్తున్నారు. అయితే చిరంజీవి సినిమాల్లో హీరోయిన్లని బాగా చూపించడానికి ప్రయత్నిస్తారు. ఆ చూపించడంలోనే రమ్యకి, సాక్షికి ఇప్పుడు గట్టి పోటీ పడింది. రమ్యని ఈపాటికే అంతా చూసేశారని సాక్షి, కొత్తపిల్ల ఎలా చూపించాలో తనకేం తెలుసని రమ్య అనుకుంటూ వుండవచ్చు.